# విరాజ్ బిల్డర్స్‌పై దాడి...




భానుమూర్తి రాజు, సోమశేఖర్ రెడ్డి, సునీత రెడ్డి పై 30 మంది దాడి..

రూ. 2.64 కోట్ల వ్యయంతో రహదారి ఏర్పాటు

అగ్రిమెంట్ చేసుకున్న భూమికి ధర పెరగడంతో ప్లేటు ఫిరాయించిన పూర్వ యజమానులు

విబి బిల్డర్స్ కు తెలియకుండా తొమ్మిది ప్లాట్లు డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వైనం..

మరో ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసే యత్నాన్ని అడ్డుకున్న విబి బిల్డర్స్

గొంతు నులిమి, 10 తులాల బంగారు గొలుసు అపహరణ...

రక్త గాయాలతో నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

మిగతా 3లో

17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 30 మార్చి 2024 | పేజీలు 11

# అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థిగా డి. వెంకటేశ్వర ప్రసాద్

- ఎంపీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ
- తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఎదిగి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న
- పార్టీ విజయానికి ప్రత్యేక కృషి



• డి. వెంకటేశ్వర ప్రసాద్

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా డి వెంకటేశ్వర ప్రసాద్ ను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం శుక్రవారం మధ్యాహ్నం నివేదికలను అందించారు. దీంతో శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు అంబరాన్ని అంటాయి. రాప్తాడు మండలంలోని ఎం బండమీద పల్లి గ్రామానికి చెందిన ఈయన రాజకీయ పరిజ్ఞానం అధిక సంఖ్యలో కలిగిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడిగా ఎదిగి 2014 నుంచి 19 వరకు రాప్తాడు మండల ప్రజా పరిషత్ ఎంపీపీగా వ్యవహరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు రాప్తాడు నియోజకవర్గం లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎంపీపీల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న నేపథ్యంలో ఆయనను అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ఖరారు చేసింది.

మిగతా 04 »

- స్వతంత్ర అభ్యర్థిగా బరిలో గోనుగుంట్ల !
- రేపు కార్యకర్తలతో భవిష్యత్ కార్యాచరణ
- ఏప్రిల్ 1 లేదా 3న ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి ధర్మవరం రాక
- భారీ ఎత్తున స్వాగత ఏర్పాట్లలో ఎన్డీఏ కూటమి



ఉమ్మడి జిల్లాలో ధర్మవరం రాజకీయం రసవత్తరంగా మారుతోంది. రొట్టె కోసం రెండు పిల్లులు పోట్లాడుకుంటుంటే ఈ రెండింటిని కాదని కోతి ఆ రొట్టె ముక్కను ఎత్తుకెళ్లిన చందంగా తయారైంది. ధర్మవరం రాజకీయ పరిస్థితి. ప్రస్తుతం ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి ఎంపిక నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. 2019 నుంచి పరిటాల శ్రీరామ్ ధర్మవరాన్ని టిడిపికి అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో కృషి చేస్తూ కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చారు.

# ధర్మవరంలో మూడుముక్కలాట

ధర్మవరం మేజర్ న్యూస్ : టికెట్ శ్రీరామ్ దే అనుకుంటున్న తరుణంలో గత ఏడాదిన్నరగా టిడిపిలో నుంచి బిజెపిలోకి వెళ్లిన గోనుగుంట్ల సూర్యనారాయణ తిరిగి టిడిపి టికెట్ తనకే వస్తుందని ప్రచారం చేసుకోవడంతో ఇద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతోపాటు ఇరు పార్టీల కార్యకర్తల్లో గందరగోళానికి దారితీస్తూ వచ్చింది. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడడంతో తెలుగుదేశం పార్టీతో బిజెపి కలిసి పోటీ చేయనుండడంతో వరదాపురం సూరి వర్గీయులు మనోధైర్యం పెంచినట్లయితే. ప్రతిష్టానం గోనుగుంట్ల సూర్యనారాయణ కోసమే ధర్మవరం టికెట్ పట్టు పట్టి తీసుకోవడంతో గోనుగుంట్ల సూరి అభ్యర్థిత్వం ఖరారైనట్లు నియోజకవర్గంలో భావించారు. దీంతో చేయి జారిపోతుందని భావించిన పరిటాల వర్గం గోనుగుంట్లకు వ్యతిరేకంగా పావులు కదిపారు. ర్యాలీ నిర్వహిం చడం ఈ ర్యాలీకి కని విని ఎరుగని రీతిలో పరిటాలకు మద్దతుగా తరలి రావడంతో బిజెపి అధిష్టానం పునరాలోచించే పరిస్థితి ఏర్పడింది.

మిగతా 03 »



# పెన్షన్ల పంపిణీ అత్యంత జాగ్రత్తగా చేపట్టాలి

- జిల్లాలో ఎక్కడా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘన జరగరాదు
- టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి

మిగతా 04 »

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



కేక్‌కట్ చేసిన టిడిపి అధినేత చంద్రబాబు

కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ స్థాపించి 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో శుక్రవారం కదిరి పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కేక్ కట్ చేశారు. మొదటగా చంద్రబాబు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు ల ర్పించారు. 42 సంవత్సరాల క్రితం తెలుగుజాతి కోసం నాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొ న్నారు. పార్టీని స్థాపిం చి తొమ్మిది నెలల్లోని అధికారంలోకి తీసు కొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కింద న్నారు. దేశంలో తెలుగు వారి కీర్తిని ఎన్టీఆర్ కి దక్కింద న్నారు. ఈ కార్యక్ర మంలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, పాటు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

| తెలుగుజాతి ఔన్నత్యానికి |

# నిదర్శనం తెలుగుదేశం పార్టీ

- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి టీడీపీ
- సాధారణ వ్యక్తులను రాజకీయ నాయకులను చేసిన ఘనత టిడిపిది
- పార్టీకి కార్యకర్తలే బలం, సైనికులు, 42వ
- ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి పరిటాల సునీత
- ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీలోకి చేరికలు



తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని దేశమంతా చాటి చెప్పిన పార్టీ తెలుగుదేశం అని.. మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు.

02

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

### నగరంలోని నడిమి వంక వద్ద ఆటో ఢీకొని ప్రమాదం

### చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని నడిమి వంక వద్ద గురువారం రాత్రి ఆటో ఢీకొని వృద్ధురాలు వెంకటమ్మ (72) శుక్రవారం ఉదయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో మృతి చెందింది. నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డుకు చెందిన ఆమె నడిమి వంక సమీపంలో ఉన్న ఆలయం వద్ద టెంకాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. టెంకాయలు విక్రయం అనంతరం ఇంటికి వెళ్లేందుకు నడిమి వంక వద్దకు వస్తుండగా ఎదురుగా వచ్చిన ఆటో వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో తీవ్ర గాయాల పాలైన ఆమెను తొలుత నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె పరిస్థితి విషమించడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఒత్తిడి భరించలేక విద్యార్థి రైలు కిందపడి ఆత్మహత్య

### ఎస్కేయూ క్యాంపస్ లో బిటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి

### విదేశాలలో ఉన్నత విద్య చదవడం లక్ష్యంగా చేసుకున్న విద్యార్థి

### ఒత్తిడిని జయించలేక రైలు కిందపడి ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి బిటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని కొత్తచెరువు మండలం, కదిరేపల్లి గ్రామానికి చెందిన తంగెం సురేంద్ర (22) నగర శివారులోని ఎస్కే యూనివర్సిటీ క్యాంపస్లో బీటెక్ నాలుగవ సంవత్సరం చదువుతున్నాడు. ఉన్నత చదువును విదేశాలలో పూర్తి చేయాలని లక్ష్యంతో ఇంజనీరింగ్ లో చేరిన అతను ఒత్తిడిని భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు. గత కొద్ది రోజులుగా తీవ్ర మానసిక వత్తిడితో ఉండేవాడని దీంతో ఒత్తిడిని భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో టిడిపి గెలుపు బాట

### అభివృద్ధి జరగాలంటే టిడిపి ప్రభుత్వం రావాలి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జీడిపల్లి, వీరాంజనేయ కొట్టాల గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారుడు విక్రమ సింహా పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జీడిపల్లి, వీరాంజనేయ కొట్టాల గ్రామాలలో మండల నాయకులు, స్థానిక కార్యకర్తలు విక్రమసింహాకు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మండల, స్థానిక నాయకులు మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, సర్పంచ్ రామ్మోహన్, విరుపాపల్లి రాధాకృష్ణ, మాజీ ఎంపిటిసి కంచరముదు, సర్పంచ్ వెంకట నాయుడు దామోదర, సునీల్, రఘుపతి, బాలకృష్ణ, జయరాములు, వన్నూరు స్వామి, జనసేన మండల కన్వీనర్ సుధీర్ మరియు కార్యకర్తలతో కలిసి గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ద్వారా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 1,22,000 రూపాయలు అందిస్తామన్నారు. అందులో భాగంగా మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15000 రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి 1500 రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, యువ గళం పథకం ద్వారా 20 లక్షల యువతకు ఉపాధి, నిరుద్యోగ భృతి, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిక ధరలతో పేదల పడుతున్న కష్టాలను తెలుసుకొని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరలు తగ్గిస్తామని, ప్రజలు పడుతున్న కష్టాలను తీరుస్తామన్నారు. కావున టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించాలని బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రం అందజేస్తూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల తలరాతలు మార్చే ఎన్నికలివి...!

### - "ఫ్యాన్"గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### - శింగనమలలో పుట్టి పెరిగిన వ్యక్తిని - మీ నమ్మకాన్ని వమ్ము చేయను



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 58 నెలల పాలనలో గ్రామాల రూపురేఖలు సమూలంగా మారిపోయాయని, ఈ ఎన్నికలు పేదల బ్రతుకులు మార్చే ఎన్నికలని, మనమందరం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని శింగనమల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండలం కొండాపురం, సిద్దరాంపురం, పసులూరు, పి.కొత్తపల్లి, గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులతో కలసి ఆయన చేపట్టారు.గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ, అవ్వా తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. శింగనమలలో నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిన వ్యక్తిని, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా మీ అమూల్యమైన ఓటును "ఫ్యాన్" గుర్తుపై వేసి గెలిపించాలని కరపత్రాలు అందజేసి అభ్యర్థించారు.వీరాంజనేయులు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు 600 కి పైగా హామీలు ఇచ్చి 2014 లో అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. మేనిఫెస్టోలోని ప్రతి హామీని అమలు చేసిన ఘనత ఒక్క వైయస్ జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. గతంలో చెప్పిన విధంగా చంద్రబాబు నాయుడు అవి చేస్తాం ఇవి చేస్తామని చెప్పిన మాటలు చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. గత టిడిపి పాలనలో చేసిన మేలు చెప్పుకోవడానికి ఏమీ లేకపోవడంతో మంచి చేసిన జగనన్న పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ఫలానా చేశామని చెప్పుకోవటానికి సంక్షేమ పథకాలు ఉన్నాయి, టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు ఏం చేసిందో ఒకటైన ఉందా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో " ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య

### ఇంజక్షన్ వేసుకొని మృతి చెందినట్లు వెల్లడి

### మృతి పై అనేక అనుమానాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని సాయినగర్లో ఉన్న విష్ణుప్రియ హాస్టల్ లో శ్రీజ (22) అనే యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. నగరంలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో అనస్థీసియా టెక్నీషియన్గా పనిచేస్తూ హాస్టల్లో ఉంటూ జీవనం సాగిస్తోంది. ఈమెది మడకశిర మండలంలోని హైమావతి పంచాయతీ పరిధిలోని దొడనహళ్లి గ్రామానికి చెందిన యువతిగా హాస్టల్ నిర్వాహకులు తెలియజేశారు. శుక్రవారం మధ్యాహ్నం అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను గమనించిన హాస్టల్ నిర్వాహకులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆమె పడి ఉన్న ప్రాంతంలో ఇంజక్షన్ నీడిల్ ఉన్నట్లు వారు గుర్తించారు. దీంతో ఆమె ఇంజక్షన్ వేసుకొని మృతి చెందినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మృతి పై అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## పాలిటెక్నిక్ 2024 ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ 2024 ప్రవేశాల కోసం ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఉత్తీర్ణతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ కె. అశ్రాఫ్ అలీ , జనరల్ సెక్షన్ శాఖాధిపతులు ఎస్. అలీ ఆఫ్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని స్థానిక ఎస్ కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 25వ తేది వరకు తరగతులు ప్రారంభించనున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాలిటెక్నిక్ 2024 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు చేత ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఈఈఈ శాఖ అధిపతులు వై. సురేష్ బాబు, సివిల్ ఇంజనీరింగ్ శాఖ అధిపతులు డాక్టర్ ఎన్. సులోచన తెలిపారు. మహిళా విద్యార్థులకు ప్రత్యేక ఉపకార వేతనం పొందే వెసులుబాటు ఉన్నట్లు తెలిపారు. అవసరమైన సమాచారం కోసం మొబైల్ నెంబర్ 9177942568 ను సంప్రదించాలని వెల్లడించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గుబనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు కొలక నూరి క్రిష్టప్ప ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకకు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి అమ్మిలినేని సురేంద్రబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చోళం మల్లికార్జున, వైపి రమేష్, మురళి, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించారు.



## తెలుగుజాతి ఔన్నత్యానికి నిదర్శనం తెలుగుదేశం పార్టీ

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో కలసి టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఆ రోజు ఎన్టీఆర్ పార్టీ పెట్టకపోయి ఉంటే.. ఈ రోజు బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి ప్రాధాన్యం ఉండేది కాదన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలకు ఎన్టీఆర్ కారణమయ్యారన్నారు. ఎన్టీఆర్ తర్వాత పార్టీ అంతే బలంగా ముందుకు నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు. టీడీపీకి మొదటి నుంచి కార్యకర్తలే సైనికులని.. వారే ఈ పార్టీకి బలం అని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి.. అధికారంలోకి వస్తుందన్నారు....

### ఆవిర్భావ దినోత్సవ రోజున పార్టీలోకి చేరికలు

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ రోజున కూడా తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగాయి. రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాప్తాడులో రోజు రోజుకీ టీడీపీ బలం పెరుగుతోందన్నారు. ఎమ్మెల్యే సోదరులు ఆ పార్టీ నాయకుల్ని కాపాడకోలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ఎన్నికల లోపు ఆపార్టీ ఖాళీ అవుతుందన్నారు. పార్టీలోకి చేరిన వారిలో బి.కమ్మన్న, వై.నరసింహులు, జి.లింగమయ్య, కే.ముత్యాలమ్మ, బి.రాములమ్మ, బి.ఉమా తదితరులు ఉన్నారు.

## టిడిపి శ్రేణుల సంబరాలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంను టిడిపి అధిష్ఠానం ప్రకటించడంతో గుత్తి టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. గుమ్మనూరు జయరాం టికెట్ ప్రకటించడంతో నాయకులు , కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ కూడలిలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం గుమ్మనూరు జయరాం ఇంటివద్దకు చేరుకొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవితేజ, నారాయణ స్వామి, రవి, యర్రగుడి రమేష్, లాయర్ సోమశేఖర్ తోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు ఘన స్వాగతం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబును చూడడానికి టీడీపీ శ్రేణులు, ప్రజలు, మహిళలు భారీగా తరలి వచ్చారు.

## ప్రశాంత వాతావరణం కల్పిస్తాం... స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి. హీరేహాళ్ మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుద బలగాలతో కవాతు నిర్వహించారు. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కేంద్రసాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్‌ను కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం కల్పిస్తామని, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవా లన్నారు. ఈ కవాతును డి. హిరేహాల్ గ్రామము ఓబులాపురం, మురడి, కల్యం గ్రామాల్లో నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్‌లో రాయదుర్గం రూరల్ సి.ఐ జె. ప్రసాద్ బాబు, ఎస్సైలు ఎ. గురుప్రసాద్ రెడ్డి (డి.హిరేహాల్), ఆర్. శ్రీనివాసులు (కనేకల్ పీఎస్), ఎం.వెంకటేశ్వరులు (గుమ్మగట్ట పీఎస్) లతో పాటు సిబ్బందీ మరియు బిఎస్ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్లు మనోజ్ కుమార్, రాజన్ త్యాగి, కుల్దీప్ సింగ్ రాథోడ్ లు మరియు 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వరరరెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో విజయసంకల్ప యాత్ర



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయన తనయుడు ప్రణయ్ రెడ్డి విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలో శుక్రవారం విజయసంకల్ప యాత్ర జరిగింది. ముందుగా పాల్తూరు నుంచి హావళిగి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హావలిగి గ్రామం నేతలు గజమాలతో సత్కరించారు. అనంతరం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపి నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన జగన్‌ని మరలా ముఖ్యమంత్రి చేసుకుందాం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేసుకుందామని అని శుక్రవారం ఎర్రగుడి గ్రామంలో వైస్ ఎంపీపీ పుష్పవతి, వైఎస్ఆర్సిపి నాయకులు రాజగోపాల్, నరిగన్న, అంగడి ఎర్రిసామి, వైస్ సర్పంచ్ పొన్నూరు సాబ్ కలిసి ఇంటింటికి విశ్వన్న కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్యకర్తలు నాయకులతో ఇంటింటికి వెళ్లి వైయస్సార్ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసినాడని మరల, పేదలందరికీ పారదర్శకంగా పథకాలు అంది వారి జీవితాలు మరింత మెరుగుపడాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ గెలవడం ద్వారానే సాధ్యమవుతుందని, అలాగే ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత పోతప్ప మహిళా సభ్యులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాన్యులకు సైతం రాజీయాలను పరిచయం చేయడం కోసం నాడు విశ్వవిఖ్యాత నట



సార్వాభౌముడు అన్న నందమూరి తారక రామారావు గారు 42 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీని స్థాపించారు. నాటి నుంచి నేటి వరకు అట్టడుగు వర్గాలకు చేరువై వాటి ఫలాలు అందిస్తోంది. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు గారు బ్రహ్మసముద్రం మండల కేంద్రానికి రావడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. అమిలినేని మాట్లాడుతూ ఇంత ఘన స్వాగతం పలికిన బ్రహ్మసముద్రం మండల టీడీపీ నాయకులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని, రెండున్నరేళ్ళలోగ బీటీపీ కాలువ పూర్తి చేసి నీళ్లు తీసుకువస్థానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మవరంలో మూడు ముక్కలాట

మొదటి పేజీ తరువాయి

పరిటాల కుటుంబంతో బిజెపి అధిష్టానం చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. జద్దర్లలో గోనుగుంట్లకు తప్ప మరెవరికైనా టికెట్ ఇస్తే మేము దగ్గరుండి గెలిపించుకుంటామని ఖరాఖండిగా చెప్పినట్టు తెలుస్తోంది దీంతో ఈ ఇద్దరినీ కాదని మూడో వ్యక్తి బిజెపిజాతీయ కార్యదర్శి సత్యకుమార్ యాదవ్ పరిటాల కుటుంబం సూచన మేరకు ఎంపిక చేసినట్లు సమాచారం. గోనుగుంట్ల దీంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సత్తాను చాటాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

### 31న కార్యకర్తలతో గోనుగుంట్ల సమావేశం ..

అటు టిడిపి ఇటు బిజెపి టికెట్ చేజారిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన గోనుగుంట్ల సూర్యనారాయణ తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించడానికి సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. 31వ తేదీన ధర్మవరంలోని తన వ్యక్తిగత కార్యాలయం నందు కార్యకర్తలతో సుదీర్ఘంగా చర్చించి నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. రాప్తాడు ధర్మవరం రెండు నియోజకవర్గాల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సన్నద్ధమవుతున్నట్లు అనుచర వర్గాల ద్వారా తెలుస్తోంది. తనకు టిక్కెట్టు దక్కనియకుండా చేసిన పరిటాల కుటుంబానికి ఓటమి లక్ష్యంగా పావులు కలపడానికి తనదైన శైలిలో కార్యాచరణ రూపొందిస్తున్నారన్న ది వర్గాల ద్వారా తెలుస్తోంది.

### 1 లేదా 3న ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి ధర్మవరం రాక....

ఎన్డీఏ అభ్యర్థిగా బిజెపి తరఫున పోటీ చేస్తున్న వై సత్య కుమార్ యాదవ్ ఏప్రిల్ 1 లేదా 3వ తేదీన ధర్మవరం రానున్నట్లు తెలుస్తోంది. మంచి వాగ్దాటి, ప్రజాదరణ గల వ్యక్తిని ఎంపిక చేయడంతో ధర్మవరం నియోజకవర్గ ప్రజల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. వెనుకబడిన వర్గానికి చెందిన ఈయన పరిటాల కుటుంబం ఆమోదం మేరకు ధర్మవరం టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలిపింది. సత్య కుమార్ ఏప్రిల్ ఒకటి లేదా మూడో తేదీన ధర్మవరం రానున్నట్లు ఎన్డీఏ వర్గాలు పేర్కొన్నాయి. ఈయన రాక కోసం భారీ ఎత్తున స్వాగత ఏర్పాటు చేయడానికి ఎన్ డి ఏ కూటమి ప్రధానంగా టిడిపి శ్రేణులు అత్యుత్సాహంతో ఎదురుచూస్తున్నారు.

# విరాజ్ బిల్డర్స్‌పై దాడి..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రియల్ ఎస్టేట్.. భవన నిర్మాణ రంగంలో విరాజ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎంతో పేరెన్నికగన్నది. కస్టమర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాణ్యతలో రాజీ పడకుండా ప్రజా మన్ననలు పొందింది. ఈ నేపథ్యంలోనే అనంత వాసులకు నగరానికి చేరువలో నూతన వెంచర్ వేసి ఫ్లాట్లు అందజేయాలని సంకల్పించింది. అందులో భాగంగా అక్కంపల్లి గ్రామపంచాయతీ లో సర్వే నంబర్ 206/ 2 ఏ/ 2బి లలో 3.45 ఎకరాల భూమిని బెంగళూరుకు చెందిన రియాల్టర్ శ్రీకాంత్ బాబు, అశోక్, లక్ష్మీదేవి లతో రూ. 6.60 కోట్లకు ఒప్పందం చేసుకొని రూ.1.60 కోట్లు అడ్వాన్సు ఇచ్చారు. ఈ భూమికి కొన్ని సమస్యలు ఉండగా.. వాటిని పరిష్కరించుకొనే క్రమంలో ఈ భూమిలోకి వెళ్లేందుకు రహదారి నిర్మాణానికి రూ. 2.64 కోట్లు ఖర్చు చేశారు. ఆ రోడ్డు కూడా విబి బిల్డర్స్ వారి పేరు మీదే ఉంది. 20 ఫ్లాట్లను కస్టమర్స్ కు రిజిస్టర్ చేయించారు. తాజాగా భూమి ధర పెరగడంతో పూర్వ యజమానులైన బెంగళూరు రియాల్టర్ శ్రీకాంత్ బాబు అశోక్ లక్ష్మీదేవి లు దురుద్దేశంతో వేరే వారికి 2023 నవంబర్ 27వ తేదీన 9 ప్లాట్లను డబుల్ రిజిస్టర్ చేయించారు. ఈ వివరాలు తెలిసిన వెంటనే ఇది అన్యాయమని విబి బిల్డర్స్ వారి వద్ద వాపోయారు. తమకు న్యాయం చేయాలని అడగ్గా మీకు చెప్పిన సమయం అయిపోయిందని ఎదురు తిరిగారు. రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా స్థలంపై విచారణ జరుగుతుండగా మరల 28న గురువారం ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్లాన్ సినట్లు తమకు తెలియడంతో అనంతపురం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి చేరుకొని రిజిస్టర్ చేయకూడదని.. మేము ఇచ్చిన డబ్బులు మాకు వెనక్కు ఇవ్వండి లేదా మా డబ్బులకు మా కస్టమర్లకు రిజిస్ట్రేషన్ చేయించండి అని అడగ్గా మాపై పూర్వ ఓనర్లైన శ్రీకాంత్, అశోక్ బాబు, లక్ష్మీదేవి వారికి సంబంధించిన వ్యక్తి రామచంద్ర వారి అనుచరులు కొంతమంది రౌడీ మూకలు అంతా కలిసి మాపై శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో దాడి చేశారని విబి బిల్డర్స్ డైరెక్టర్లు వాపోయారు. మా అమ్మ కుళ్లాయమ్మ ఆడ మనిషి అని చూడకుండా దాదాపు 30 మందికి పైగా వచ్చి మాపై హత్యాయత్నం చేసి మమ్మల్ని గొంతు నుండి మా మెడలో ఉన్న పది గ్రాముల బంగారు చైన్లు తెంపి దొంగలించారని, శరీరం లోపల భాగాలకు చాలా గాయాలు అయ్యాయని కన్నీటి పర్యంతమయ్యారు. కస్టమర్ వద్ద తీసుకున్న డబ్బులను మేము వారికి చెల్లించాము ప్రజల డబ్బులు ప్రజలకు తిరిగి చెల్లించండి.. మా సంస్థను నమ్ముకున్న కస్టమర్లకు న్యాయం చేయాలని.. మా డబ్బులు వెనక్కు ఇవ్వండి లేదా స్థలం కస్టమర్లకు రిజిస్టర్ చేయించాలని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు విబి బిల్డర్స్ డైరెక్టర్లు భానుమూర్తి రాజు, సోమ శేఖర్ రెడ్డి, సునీత రెడ్డి లు తెలిపారు. రక్త గాయాలతోనే స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్**

**కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థిఅమిలినేని సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నందమూరి తారకరామారావు అని తెలుగువారిలో అట్టడుగు వర్గాల వారికి రాజకీయం అంటే ఏమిటి పరిచయం చేసిన ఘనత కూడా ఎన్టీఆర్ కి చెల్లుతుందని కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి అమిలినేనిని సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ వద్ద అమలినేని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అమిలినేనితో పాటు పార్టీ సీనియర్ నాయకులు పలువురు మాట్లాడుతూ సినీ రంగంలోనూ సినీ చాణక్యుడిగా ఒక్క వెలుగు వెలిగిన నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు ఏదో చేయాలని సంకల్పంతో తెలుగు ప్రజల ఆదరాభిమానాన్ని చురగున్న నందమూరి తెలుగు ప్రజల కోసం రాజకీయ రంగ ప్రవేశం చేసి



తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగు ప్రజలు ప్రతి పల్లెలో నుంచి అణగారిన వర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన వ్యక్తి గా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచారని ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు సేవలను స్మరించుకున్నా రు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు మర్రి చెట్టు లో వేలూరు కు పోయిందని పలువురు అభిప్రాయ పడ్డారు. ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తో పాటు సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, ఆర్ జి శివశంకర్, పాపం పల్లి రామాంజనేయులు, వైపి రమేష్ గౌని, శ్రీనివాస్ రెడ్డి, గోళ్ళ వెంకటేశులు, శర్మ స్వామి, రామరాజు, రాజశేఖర్, డీకే రామాంజనేయులు, కొల్లాపూర్ అప్ప మల్లేపల్లి, నారాయణ శర్మాస్, టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించండి

**అమిలినేని తనయుడు అమిలినేని యశ్వంత్**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న చంద్రబాబు సారధ్యంలోని తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించాలని కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తనయుడు అమీలినేని యశ్వంత్ ప్రజలను కోరారు. శుక్రవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు మారంపల్లి కాలనీ లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి అమలినేని సురేంద్ర బాబును గెలిపించాలని తనయుడు చేపట్టిన ప్రచార కార్యక్రమంలో ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలు వంటి కార్యక్రమాలు ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే అభివృద్ధికి ప్రజా సంక్షేమ పాలనకు దోహదపడుతుందని ఒక్క



తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి ప్రజాపాలనకు అవకాశం ఉంటుందని అందుకు ప్రజలందరూ సన్నద్ధమై తెలుగుదేశం పార్టీ ని గెలిపించే విధంగా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గంలో సురేంద్రబాబును గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఇదే సంకల్పంతో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో అమీలినేని యశ్వంత్ తో పాటు మాజీ సర్పంచ్ యువ నాయకులు అనిల్ చౌదరి, సీనియర్ నాయకులు రమణ మాబు, జనసేన నాయకులు వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థిగా డి.వెంకటేశ్వర ప్రసాద్

మొదటి పేజీ తరువాయి



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తో ఉన్న సత్సంబంధాలు పార్టీ కోసం ఆయన చేసిన కృషి ఆయనను అభ్యర్థిగా నియమించేందుకు ఎంతో తోడ్పాటును అందించాయి. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న ఆయనకు అనంతపురం అర్బన్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా ఖరారు అవ్వడం పై ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు నేతలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి రాజకీయాలలోకి రంగ ప్రవేశం

ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి రాజకీయాలలోకి రంగ ప్రవేశం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా నాయకుడిగా ఎదిగారు. రాప్తాడు నియోజకవర్గంలో మాజీ మంత్రి పరిటాల సునీత అండదండలతో ఎంపీపీగా ఎన్నికయ్యారు. రాష్ట్ర మంత్రి సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టారు. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేసింది. ఎంపీపీ స్థాయి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎదిగిన ఆయన ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం పెద్ద ఎత్తున పార్టీ విజయానికి తన వంతు కృషి ఇచ్చేస్తానని ఆయన తెలియజేశారు. పార్టీ క్యాడర్ను కలుపుకొని ముందుకెళ్తామని తెలియజేశారు.

## సంక్షేమ అభివృద్ధి ప్రదాత మన జగనన్న: కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** సంక్షేమ అభివృద్ధి ప్రదాత మన జగనన్న అని తాడిపత్రి పట్టణం పరిధిలోని 36 వ వార్డు గాజుల క్రిష్టప్ప వీధి నందు శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పర్యటించారు. ఆయన పర్యటిస్తూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ది పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుపుతూ ప్రజలకు సంక్షేమం-అభివృద్ధిని వారి ఇంటివద్దకే చేరవేస్తూ, సుపరిపాలన అందిస్తున్న నాయకులు ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అని రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఇదే విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేరాలంటే మరొక్కసారి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు.అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు.

## గజ వాహనంపై శ్రీవారు

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగం గా శుక్రవారం రాత్రి స్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమాడ వీధులలో విద్యుత్ దీప కాంతుల మధ్య గజవాహనంపై ఊరేగుతున్న



శ్రీవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకు న్నారు. ప్రత్యేక పూజ లు, అభిషేకాలు నిర్వహించి యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసి అనంతరం మండపోత్సవానికి స్వామి వారిని తీసుకొచ్చారు. ఆచార్య రిత్వికులు మంత్రాచారణలతో శ్రీవారి గజవాహన ఉత్సవం నిర్వహిం చారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి తీవ్రంగత పబ్బి శెట్టి వెంకట చిన్నమ్మ , దివంగత విశాల లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు, నరేష్ పల్లి మురళీధర్, వనజ కుమారి పబ్లిసిటీ వెంకటరామయ్య శెట్టి, లక్ష్మీ నరసప్ప శెట్టి ఉభయ దారులుగా కుటుంబ సభ్యులు వ్యవహరించారు. గజ వాహనంపై విహరి స్తున్న శ్రీవారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలిరాగా కిటకిటిలా డాయి. శ్రీ సత్య జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, కదిరి డిఎస్పి శ్రీలత పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

## పెన్షన్ల పంపిణీ అత్యంత జాగ్రత్తగా చేపట్టాలి

- జిల్లాలో ఎక్కడా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ ఉల్లంఘన జరగరాదు
- పిడిఎస్ బియ్యం పంపిణీలో ఎంసిసి ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలి
- ఉపాధి హామీ పనుల కల్పనపై ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలి
- తాగునీటి సమస్యకు సంబంధించి కంట్రోల్ రూమ్ లకి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
- టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి

**అనంతపురం, మేజర్ న్యూస్ బ్యూరో:** జిల్లాలో సాధారణ ఎన్నికలు – 2024కు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలవుతోందని, పెన్షన్ల పంపిణీ, పిడిఎస్ బియ్యం పంపిణీలో ఎక్కడా ఎంసిసి ఉల్లంఘన జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పెన్షన్ల పంపిణీ, పిడిఎస్ బియ్యం పంపిణీ, ఉపాధి హామీ పనులు, మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలు, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, డిఎస్ఓ శోభారాణి, ఇతర నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిఎల్డివోలు, తదితరులతో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి 5వ తేదీ వరకు చేపట్టనున్న పెన్షన్ల పంపిణీలో ఎన్నికల కమీషన్ సూచనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం నగదు తీసుకెళ్లే సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలును దృష్టిలో పెట్టుకోవాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు/ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, పంచాయతీ సెక్రటరీలకు ఒక ఆథరైజేషన్ లెటర్ ఇవ్వాలన్నారు. పెన్షన్ల పంపిణీలో వాలంటీర్లు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ సొమ్ము పెన్షన్ దారునికి పంపిణీ చేయాలని, పెన్షన్ పంపిణీ చేసే సమయంలో ఎటువంటి ఫోటోలు తీయరాదని, వీడియోలు రికార్డు చేయరాదని, పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో రాజకీయ నాయకులు మరియు ఇతర వ్యక్తుల ప్రమేయం లేకుండా పంపిణీ చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల వద్ద ఐడి కార్డు, ఆథరైజేషన్ లెటర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ఎంసిసి సూచనలను తప్పకుండా పాటించాలని, ఈ విషయమై వారందరికీ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తెలియజేయాలన్నారు. ఆథరైజేషన్ లెటర్ లో ఎంత నగదు ఉంటే అంతే నగదును వాలంటీర్లు తీసుకెళ్లాలని, అదనపు నగదు ఉండరాదని, ఎక్కువ నగదు ఉంటే దానిపై చర్యలు తీసుకుని సీజ్ చేయాలన్నారు. ఏ రకమైన ఉల్లంఘనలు ఉన్నా వారిపై ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందని తెలియజేయాలన్నారు. పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు/ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలతో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించుకుని సూచనలు అందించాల న్నారు. పెన్షన్ల పంపిణీ పై వాలంటీర్లకు అవగాహన కల్పించాలని, పెన్షన్ల పంపిణీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పింఛన్ల పంపిణీ విషయమై ఎఫ్ఎస్టి టీమ్లకు, చెక్ పోస్ట్ లకు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలకు పూర్తి స్పష్టతతో తెలియజేయాలని



రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.

పిడిఎస్ బియ్యం పంపిణీలో ఎంసిసి ఉల్లంఘనలు జరిగితే ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ఉల్లంఘనల కింద కఠిన చర్యలు తీసుకోవాలి. పిడిఎస్ బియ్యం పంపిణీకి సంబంధించి ఎండిఓ ఆపరేటర్లు, డీలర్లపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని, ఎక్కడైనా ఎంసిసి ఉల్లంఘనలు జరిగితే ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ఉల్లంఘనల కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయం ఆపరేటర్లు, డీలర్లకు తెలియజేయాలన్నారు. బియ్యం పంపిణీ చేసే ఎండిఓ వాహనాల ఆపరేటర్లు, హెల్పర్లు, అసిస్టెంట్ లపై ఫిర్యాదులు ఉంటే సస్పెండ్ చేయాలని, కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎండిఓ ఆపరేటర్లు, ఎఫ్పి షాప్ డీలర్లతో మండల, డివిజన్ స్థాయిలో తహసిల్దార్, సిఎస్డిటిలు సమావేశాలు పెట్టి బియ్యం పంపిణీపై వారికి సూచనలు ఇవ్వాలన్నారు. పిడిఎస్ బియ్యం పంపిణీలో ఎక్కడా ఎంసిసి ఉల్లంఘనలు జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

### ఉపాధి హామీ పనుల కల్పనపై ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల కల్పనపై ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం రోజుకు 272 రూపాయలు కూలీలకు వేతనం అందిస్తుండగా, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 28 రూపాయల పెంచి 300 రూపాయలు రోజుకు కూలీలకు వేతనం వచ్చేలా కేంద్రం చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ విషయమై కూలీలకు తెలియజేసి, ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఉరవకొండ, కూడేరు, తదితర 14 మండలాల్లో తక్కువ మంది కూలీలకు పనులు కల్పించడం జరుగుతోందని, ఎక్కువమంది కూలీలకు పనులు కల్పించడంపై మరింత పురోగతి సాధించాలన్నారు. డైలీ లేబర్ రిపోర్ట్ మరింత పెంచాలని, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో అన్ని మండలాల్లోనూ ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి పనులు చేపట్టాలని, ఉపాధి పనుల కల్పనపై గ్రామాల్లో టామ్ టామ్ వేయించి కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఇబ్బంది లేకుండా అడిగిన వారికి పనులు కల్పించాలని ఆదేశించారు.

### తాగునీటి సమస్యకు సంబంధించి కంట్రోల్ రూమ్ లకి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

జిల్లాలో తాగునీటి సమస్యకు సంబంధించి జిల్లా, పట్టణ, మండల స్థాయిలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లకి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉన్న వార్డులను పరిశీలించాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు రోజు రెండు పంచాయతీలను, వార్డులను పరిశీలించాలన్నారు. కంట్రోల్ రూమ్ లలో రిజిస్టర్ మైంటైన్ చేయాలని, ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి ఎదురు కాకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలుకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై ఎక్కడ రాజకీయ పార్టీల రంగులు కనిపించకుండా తొలగించాలని, కలర్ కోడింగ్ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయమై ఎఫ్.ఎస్.టీ, ఎంసిసి టీంలు పర్యవేక్షణ చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లు, పరిసర ప్రాంతాల్లో వాల్ రైటింగ్స్, ఫ్లెక్సీలు ఏవైనా ప్రజలకు కనిపిస్తుంటే తొలగించాలన్నారు. సీ-విజిల్ యాప్ ఫిర్యాదులను 100 నిమిషాలలోపు విచారణ చేసి పరిష్కరించాలని, గడువు దాటకుండా పరిష్కరించడం అత్యంత ముఖ్యమన్నారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## 20 కుటుంబాలు టిడిపిలో చేరిక

**తాడిపత్రి మేజర్ న్యూస్ :**

పెద్దవడుగూరు మండలం లోని మిడుతూరు గ్రామంలో 20 కుటుంబాలు వైసిపి ని వీడి శుక్రవారం టిడిపిలో చేరారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రజలతో మమేకమై సాయ శక్తుల తో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి మల్లీ శేఖర్ నాగరాజు, శ్రీకాంత్, కుమార్, మరియు జేసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసి చూపుతాం

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం కనుకూరు గ్రామంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తరుపున అమిలినేని సురేంద్ర బాబు భార్య రమాదేవి, సోదరి రాధా మాదవి, కోడలు ఇషిత ఇతర కుటుంబ సభ్యులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు గ్రామాలలో చేపట్టాల్సిన తాగునీరు, సీసీ రోడ్లపై ప్రజలకు తెలియజెస్తూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఐతే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, తద్వారా మన నియిజకవర్గం కూడా అభివృద్ధి సాధ్యం అవుతుందని అందుకు ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

## సీమ సాంస్కృతిక రంగంలో కొత్తమలుపు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**



రాయలసీమ ప్రాంత జీవన స్థితిగతులు సంస్కృతిని కేవలం సాహిత్యం లోనే కాక రంగురంగుల చిత్రాలలో వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా చిత్రించడం సీమ సాంస్కృతిక రంగంలో మరో కొత్తమలుపని రాయలసీమ చిత్రలేఖన ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథి మానవతా కన్వీనర్, రచయిత డా. తరిమెల అమరనాథరెడ్డి పేర్కొన్నారు. ఎందరో మహనీయులకు నెలవైన ఈ సీమలో మారింత సామజిక చైతన్యంతో ముందుకు సాగాలని కోరారు. వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయలసీమ చిత్రలేఖ ప్రదర్శన యస్.యస్.బి.యన్ కళాశాలలో తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి స్మారకార్థం జరిగింది. ఈ కార్యక్రమానికి పౌండేషన్ అధ్యక్షుడు ఆచార్య కాడా రామకృష్ణా రెడ్డి అధ్యక్షత వహించారు. రాయలసీమ ప్రాంత అవగాహనకు కొత్త తరానికి ఈ ప్రదర్శన ఎంతో తోడ్పడుతుందని తెలిపారు.విశిష్ట అతిథిగా సామాజిక కార్యకర్త, కవి విచ్చేసిన కంబదూరు షేక్ నబీరసూల్ మాట్లాడుతూ విభిన్న సంప్రదాయాలు మతాలు బిన్నత్వంలో ఏకత్వంలా సీమ సమాజం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమ కన్వీనర్ డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి మాట్లడుతూ... రాయలసీమ నేపథ్యంగా వందకు పైగా చిత్రాలు రావడం అవి ప్రదర్శన అందుకొవడం మంచి ప్రారంభమని భవిష్యత్తులో సీమ సాంస్కృతిక వికాసానికి మరిన్ని వైవిధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో కవులు గోసల నారాయణ స్వామి, షేక్ రియాజ్ అహమ్మద్, సురేష్, మధురశ్రీ, వన్నప్ప, క్రిష్ణవేణి పూజారి ఈరన్న, టి.వి రెడ్డి న్యాయవాది సత్యనారాయణ రెడ్డి, వన్నూరుసాబ్, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి లోకన్న, నాగశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీలక్ష్మి నరసింహ స్వామి, ఆంజనేయ స్వామి దేవస్థానముల శాశ్వత హుండీ ఆదాయం లెక్కింపు

మడకశిర మేజర్ న్యూస్ : అంతర్ రాష్ట్ర భక్తుల ఆరాధ్య దైవాలుగా, ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలుగా బాసిల్లుతు వస్తున్న మండ లం పరిధిలో వెలసిన భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, జిల్లడగుంట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయముల శాశ్వత హుండీ ఆదాయం లెక్కింపును ( నేడు ) శనివారం ఉదయం 8 గంటలకు ఆల య ప్రాంగణంలో చేపడు తున్నట్లు కార్య నిర్వాహణ అధికారి నరసింహమూర్తి తెలిపారు. రెండు దేవస్థానముల కు సంబం ధించి హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న నేపథ్యంలో సకాలంలో గ్రామపెద్దలు, భక్తాదు లు హాజరై హుండీ ల లెక్కింపు కు సహకరించాలని కార్య నిర్వహణ అధికారి యం.హెచ్. నరసింహ మూర్తి కోరారు.

## కేబుల్ వైర్లు చోరీ..

నల్లచెరువు, మేజర్ న్యూస్ :నల్లచెరువు మండ లంలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో గురు వారం అర్ధరాత్రి సుమారు 15 వ్యవసాయ బోర్ల కు సంబంధించిన కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించు కెళ్లారని సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి తో కలిసి శుక్రవారం రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు వేల రూపాయలు విలువ చేసే కేబుల్ వై ర్లను చోరీ చేశార న్నారు. ఇలాగే కొనసాగితే తాము ఎలా పంటలు సాగుచేయాలని రైతులు వాపోయారు. చోరీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అనంతపురం టిడిపి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ

### – సంబరాలు చేసుకున్న తెలుగుదేశం నాయకులు

లేపాక్షి మేజర్ న్యూస్ :– అనంతపురం పార్లమెంట్ కు టిడిపి అభ్యర్థిగా హిందూపురం అంబికా లక్ష్మీనారాయణ ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం అధికారకంగా ప్రకటించిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం మండల కేంద్రమైన లేపాక్షి లో టిడిపి మండల కన్వీనర్ జయపాధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో టపాసులు పేల్చి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్ ,రమేష్ ,ప్రభాకర్ రెడ్డి,చిన్న ఒబాన్న ,డైరీ శ్రీరాములు,డిష్ మంజు,యన్ బి కే మూర్తి,బుల్లెట్ రవి, అనిల్ తెలుగుదేశం నాయకులు వాల్మీకి సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగలను హేళన చేయడం బాబుకు కొత్త కాదు..!

- ఎస్సీగా పుట్టినందుకు గర్వపడుతున్నాను.
- కష్టపడి చదివి.. ఎంఏ, బీఈడీ చేశా..
- టిప్పర్ డ్రైవర్ అంటూ.. హేళన చేయటం తగదు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్న పెద్దపీట వేశారని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలంటే చులకనగా చూస్తూ, ఒక సామాన్య నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను హేళన చేస్తూ మాట్లాడడం సరైనది కాదని శింగనమల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో ప్రజాగళం బహిరంగ సభలో ప్రసంగించిన చంద్రబాబు, ఒక టిప్పర్ డ్రైవర్ కు టికెట్ ఇచ్చారు అని ఎగతాళిగా మాట్లాడారు, అలానే చదువురాని వేలిముద్రకే టిక్కెట్టు ఇచ్చారా అంటూ హేళనగా మాట్లాడడం జరిగిందన్నారు. నేను ఒక టిప్పర్ డ్రైవర్ గా, మడకశిర అభ్యర్థి లక్కప్ప ఉపాధి కూలీగా... మేమందరం ఈరోజు గర్వంగానే ఫీల్ అవుతున్నాము. మాది పేదల పార్టీ కాబట్టే జగనన్న పేదలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు మీది పెత్తందార్ల పార్టీ కాబట్టి కోటీశ్వరులకు టికెట్లు ఇచ్చుకున్నారన్నారు.

ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి సంపాదించిన సర్టిఫికెట్లు. పేదవాళ్లు కూడా సాటి మనుషులే దళితులు కూడా సాటి మనుషులే అనే జ్ఞానాన్ని చంద్రబాబుకు ఇవ్వాలని దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు. నా కుటుంబం పోషించుకోవడానికి టిప్పర్ డ్రైవర్ గా పని చేశాను. క్లబ్‌ల్లో, డాన్స్ లేసి సంపాదిం చుకోలేద న్నారు. నేను ఎస్సీ ని కాకపోయి ఉంటే నేను పేదవాడిని కాకపోయి ఉంటే ఈ టికెట్ వచ్చేది కాదు అందుకే నేను గర్వపడు తున్నాను. ఎస్సీగా పుట్టినందుకు, నేను గర్వపడుతున్నాను ఒక పేదవాడిగా పుట్టినందుకు, నేను గర్వపడుతున్నాను. ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతున్నందుకు సంతోషపడుతున్నానని తెలిపా రు. ఎస్సీ, ఎస్టీ బీసీలన్నా, పేదలన్నా ఆయనకు చాలా చులకన. ఎస్సీలను, బీసీలను ఆయన నోటికి వచ్చినట్లు మాట్లాడటం ఇంతకు ముందు చాలాసార్లు చూశాము.చంద్రబాబు నాయుడు ఎప్పుడూ తాను విజనరీ అని చెప్పుకుంటూ ఉంటారు. నిజమే, అబద్ధాలు చెప్పడంలో ఆయనకు అద్భుతమైన విజన్ ఉందన్నారు. చంద్రబాబు మళ్ళీ చెబుతున్నాను మీ రాజకీయ జీవితం మొత్తం బినామీల మీద నిర్మించుకుంది, మీ తెలుగుదేశం పార్టీ మొత్తం బినామీల పార్టీ, అంతేకానీ మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి ప్రజల పార్టీ పేదల పార్టీ.కేవలం 45 రోజుల కాలమే సమాధానం చెబుతుంది రాసి పెట్టుకోండి. సింగనమల నియోజకవర్గం లో వైసీపీ జెండా ఎగరేస్తాం. జగనన్నని ముఖ్యమంత్రిగా చేసుకోటానికి మేమందరం సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీలం భాస్కర్, మాజీ సర్పంచ్లు రేకులకుంట నారాయణస్వామి,బోయ కొట్టాల ముసలన్న, కన్వీనర్లు బైపు రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలి

### – జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్



**అగళి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు.మండలకేంద్రమైన అగళి లో ఏర్పాటు చేసిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలోని వ్యక్తి ఈరలక్కప్ప కు జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ టికెట్ కేటాయించారన్నారు. మడకశిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈరలక్క ప్పను హిందూపురం ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మ ను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల బరిలోకి దింపారని ఇద్దరిని అత్యధిక మెజారిటీ తో గెలిపించి గిఫ్ట్ గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఇవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపిస్తే మీకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మడకశిర నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి అవకాశం కల్పించారని ఓట్లు వేసి గెలిపించాలని విన్నవించారు. అసెంబ్లీకి పంపిస్తే మీ ఇంటిలో ఒకరినై సేవలంది స్తానని మీకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్,ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, జడ్పిటిసి అనంతరాజు,నాయకులు గోవర్ధన్ రెడ్డి,మాజీ మంత్రి హెచ్.బి నరసే గౌడ్,వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నలిని రంగే గౌడ్, హాలుకూరు కాంత రాజు, కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ జెసిఎస్ కన్వీనర్ మహేంద్ర, నాయకులు చంద్రప్ప నియోజకవర్గ వక్కలిగ సంఘం జనరల్ సెక్రెటరీ తిప్పేస్వామి, , సర్పంచ్ కృష్ణ,ఎంపీటీసీ బసవరాజు,కదిరేపల్లి మంజునాథ,హర్షవర్ధన్ రెడ్డి మధు డి సర్పంచ్ శివకుమార్ మైలారప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీకి అండగా నిలవండి..

### – జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ వెన్నం శివరామిరెడ్డి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవండి అని జెసిఎస్ అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ వెన్నం శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని 22వ డివిజన్ పరిధిలో ఉన్న మరువకొమ్మ కాలనీ లో ఇంటింటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక అభివృద్ధి చేశారని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డి, జానీ పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తేదేపా కార్యాలయంలో 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కన్వీనర్ సోమశేఖర్ చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం జిందాబాద్, ఎన్టీఆర్ అమర్ హై అనే నినాదాలు ఇచ్చారు. అనంతరం మండల కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు స్థాపించడం జరిగిందని, 9నెలల వ్యవధిలోనే పార్టీని అధికారంలోకి తెచ్చి నిరుపేదలను ఆదుకున్న మహానుభావుడు ఎన్టీ రామారావు అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు పరిచి పేదలను పథకాల ద్వారా పేదలను ఆదుకోవచ్చునని నిరుపించిన మహానుభావుడని, పేదలకు రూ.2లకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో హక్కు, రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించి బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం కల్పించారన్నారు. ఆ ఒరవడినే నారా చంద్రబాబునాయుడు పాటిస్తు పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లారని, రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఉత్తమరెడ్డి, పాలసముద్రం మనోహర్, బొబ్బిలి రామ్మోహన్, వేణుగోపాల్, అశోక్, సాదీఖ్, నరసింహులు, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరేశ్, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతి, రాజారెడ్డి, సోమశేఖర్, మైనార్టీ నాయకుడు ఉమర్ ఖాన్, కరుణారెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమర్‌ఖాన్ ఆధ్వర్యంలో అన్నదానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తన కుమారుడి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని పట్టణానికి చెందిన మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ చర్చిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తన కుమారుడైన అర్ఫాన్ ఖాన్ 5వ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఎముకలగుట్టలపల్లి రోడ్డులో వున్న యహోవా నిస్సా చర్చిలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఉపవాసాలు వున్న క్రైస్తవ సోదరులకు భోజన ఏర్పాట్లు చేపట్టారు. చర్చిలో చర్చి ఫాదర్లు ప్రత్యేక పూజలు చేసి ఆయన కుమారుడిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసే, బిజేపి నాయకులు పాల్గొన్నారు.

## మట్టి తరలింపును అరికట్టాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి చెరువు ప్రాంతంలో అక్రమంగా మట్టి తరలింపు ను అధికారులు అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి బాల స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. అధికారులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా గుట్టల తో పాటు చెరువు స్థలం లో జెసిబి లతో గుంతలు తవ్వి మట్టి తరలిస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మైనింగ్ చెక్ పోస్ట్ సిబ్బంది తో కుమ్మక్కై దొంగ పర్మీట్ లతో టిప్పర్, ట్రాక్టర్ లలో తరలిస్తు లక్షల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆయన ఆరోపించారు. చర్యలు చేపట్ట కపోతే ఆందోళనకు దిగితామని హెచ్చరించారు.

## అణగారిన వర్గాలకోసం టిడిపి ఆవిర్భావం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం స్వర్గీయ నంద మూరి తారక రామారావు ఆధ్వర్యంలో ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం అని పట్టణ టిడిపి అధ్య క్షులు మనోహర్ పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యా లయంలో టీడీపీ 42వ పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఆవిష్కరించి కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కొన్ని వర్గాలకే పరిమితమైన రాజ్యాధికారాన్ని బడుగు బలహీన వర్గాల కుభాగస్వామ్యం కల్పిస్తూ వారికి చట్టసభలలో ప్రాధా న్యత కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, మోహా న్, రామాంజనే యులు, లక్ష్మీనారాయణ, చికెన్ తిరుపా లు, రంగనాయకులు, రియాజ్ భాష, శ్రీనివా సులు, ఉత్తమ నాయు డు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బికే ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల కేంద్రం లో బిజెపి, జన సేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మ డి హిందూ పురం పార్ల మెంట్ అభ్యర్థి బికె పార్థసారథి ఆధ్వర్యంలో రొద్దం మండలం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మొదటిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా కీర్తిశేషులు నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్థ సారథి మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ప్రవేశ పెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారు.పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా నాకు అసెంబ్లీ అభ్యర్థి సవితమ్మకు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర భవిష్యత్ ను కాపాడే నాయకుడు నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సమాజమే మా దేవాలయం-ప్రజలే మా దేవుళ్లు అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తోన్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హిందూపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి బికే పార్థసారథి తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పెనుకొండ పట్టణం, మడకశిర రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయంలో హిందూపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి బి కే పార్థసారథి అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జండా ఆవిష్కరణ చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీరు, విద్యుత్ సమస్యలపై జేసీ సమీక్ష

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రస్తుత వేసవిలో తాగు నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముంద స్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అలాగే ఎన్నికల కమిషన్ ఆదేశాలు సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధి కారులకు సూచిం చారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమీక్ష సమావేశానికి తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో జి ఎన్ ఎస్ రెడ్డి, ఏడిఈ సుబ్ర హ్మణ్యం, ఈవో ఆడి ప్రసన్నకుమార్, ఆర్ డబ్ల్యు ఏఈ ప్రసాద్, ఆర్డిఓ వెంకట శివారెడ్డి తో కలిసి ప్రత్యేక సమీ క్ష నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు సక్రమం గా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా, ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల కార్యక్రమం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్ల కు తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాల న్నారు. ఏ ప్రాంతంలో నూ నీటి ఎద్దడి తలెత్త కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాల న్నారు. విద్యుత్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## అనంతపురం న్యాయవాదిపై దాడి

**-తీవ్రంగా ఖండించిన పెనుకొండ బార్ అసోసియేషన్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో న్యాయవాది కే. లక్ష్మి పైఅమానుషంగా దాడి చేసి గాయపరచిన టి. సోమశేఖర్ రెడ్డి, వడ్డే భానుమూర్తిలపై చట్ట పరమైన కఠిన చర్యలు చేపట్టాలని బార్ అసోసియేషన్ పెనుకొండ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ కార్యాలయంలో ఒక మహిళా న్యాయవాదికి భద్రత లేకపోవటం బాదాకారం అని, దాడి చేసిన దుండుగులపై నాన్ బెయిలబుల్ సెక్షన్స్ నమోదు చేసి రిమాండ్ కు తరలించాలి. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన రీతిలో స్పందించక పోవటమే దాడులకు కారణంగా భావించాలి. రాజకీయ నాయకులకు, సమాజానికి ఏ విధమైన నష్టం ఏర్పడినా ప్రజల పక్షాన అండగా నిలిచేది న్యాయవాదులు మాత్రమేనని తెలుసుకోవాలి. న్యాయవాది కే. లక్ష్మి పై జరిగిన దాడి పట్ల ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వారు తక్షణమే స్పందించి దుండుగులు పై కఠిన చర్యలు చేపట్ట వలసినదిగా ప్రభుత్వానికి లేఖ వ్రాయాలని వారు కోరారు. అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కురుబ ఆశ్వర్థ నారాయణ, జాయింట్ సెక్రటరీ జవిద్ హుస్సేన్, ట్రెజరర్ విక్రాంత నాయక్, లైబ్రరీ సెక్రెటరీ బోయ లీలరాణి, ఈసీ మెంబెర్స్ ఆర్. నాగిరెడ్డి, బి. బాలాజీ, రంగనాథ్ తదితరులు కలరు.

## తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం నారనాగేపల్లి పంచాయతీ నారనాగేపల్లి, కనుమర, నాగిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ పార్టీ 25 కుటుంబాలు నారనాగేపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె. పార్థసారథి, నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని స్థానిక నాయకులు, కార్యకర్తలతో మమేకమై పనిచేయాలని కోరారు. పార్టీలో చేరినవారు నాగేపల్లి గ్రామానికి చెంది, మాజీ డీలర్ నాగిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సుబ్బారాయుడు, గోపాల్, అంజనప్ప, గంగాధర్, వీరాంజి, వాలింటర్ రాజశేఖర్, రఫీ, కె.ముత్యాలప్ప, రుద్రన్న, కొత్త బీరప్ప, మైక్ సెట్ కిష్టప్ప, కనుమర గ్రామం లక్ష్మయ్య, సోము, కండక్టర్ రామకృష్ణ, కండక్టర్ లక్ష్మీనారాయణ, వార్డ్ మెంబర్ హనుమంతు, చిన్న అంజన్నప్ప, మనోహర్, బేల్దారు సంజీవ, చంద్ర, నాగిరెడ్డిపల్లి కె వెంకటరెడ్డి కలరు.

## మాజీ మంత్రి పల్లె సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఒడిసి మండలం వణుకు వారిపల్లి కి చెందిన 25 వైసీపీ కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీ లోకి చేరారు. శుక్రవారం పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె సమక్షంలో టిడిపి కండువా కప్పుకొని టీడీపీ లో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకం నచ్చే టీడీపీపార్టీ లోకి చేరినట్లు వణుకువారి పల్లి చెందిన చిన్నప్ప, మధు, నాగలక్ష్మి, స్వర్ణమ్మ, సురేష్, అరుణమ్మ, రమణప్ప, వెంకట్ లక్ష్మి, సుధాకర్, చంద్రకళ, వెంకటప్ప ,శివమ్మ, రామచంద్ర, రమణమ్మ ,మహేష్, శైలజ, వెంకటరమణ, అంజనప్ప, రెడ్డమ్మ, లక్ష్మీనారాయణ, హరికుమార్, రామక్క, వెంకట స్వామి, నారాయణమ్మ, అక్కులప్ప, రంగమ్మ తెలిపారు. అనంతరం పల్లె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీ ల గెలుపు కోసం అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయసాధనలో పునరంకితం అవుదాం

### – టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి



మడకశిర మేజర్ న్యూస్ : వెండి తెర రారాజు, టిడిపి వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్క రు పునరంకితం కావాల్సిన అవసరం వుందని రాష్ట్ర కార్యదర్శి డాక్టరు శ్రీనివాస మూర్తి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని బాలాజీ నగర్ లో వుంటున్న పార్టీ కార్యాల యంలో పార్టీ శ్రేణులతో కూడి పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ ఆవిర్భావ నేత ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి పార్టీ పతా కాన్ని ఆవిష్కరించి కేక్ ను కట్ చేసి ఒకరి కొకరు తినిపించు కొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ పురోబివృద్ధికి పాటు పడుతు వస్తున్న సీనియర్ నాయకులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరుడు, గుండుమల మాజీ సర్పంచి చంద్రప్ప మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టిడిపిని దివంగత మాజీ ముఖ్య మంత్రి ఎన్ టి ఆర్ స్థాపించడం జరిగిందని కావున ఆమహానీయుని ఆశయ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరు పార్టి అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పార్టీ ఆవిర్బాబ దినోత్సవం కార్యక్రమంలోమండల, పట్టణ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, బిసి, ఎస్సి ,ఎస్టి , మైనార్టీ సెల్ అనుబంధ కమిటీ నాయకు లు,తెలుగుయువత ,టీఎన్ఎస్ఎఫ్, క్లస్టర్ ,యూనిట్, బూత్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు సిలువ వేయబడిన రోజును స్మరించుకుంటూ మండల కేంద్రంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చిలో గుడ్ ఫ్రైడేను శుక్రవారం క్రిస్టియన్ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకు న్నారు. యేసు క్రీస్తు సిలువలో చివరిగా పలికిన ఏడు మాట లను ధ్యానించారు. క్రైస్తవులు ఉదయం నుండి సాయంత్రం వరకూ ఉపవాసం ఉం డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు సిలువ త్యాగాన్ని స్మరిస్తూ ప్రత్యేక గీతాలను ఆలపించారు. యేసు సిలువలో పలికిన ఏడు మాటలను బోధించారు. పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఎంజి. జయానందం మాట్లా డుతూ ఆనాడు లోక రక్షణ కోసం యేసు క్రీస్తు సిలువ వేయబ డ్డారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపి న సన్మార్గంలో నడ వాలని సూచించారు. అందరూ ప్రేమ, జాలి, దయ, కరుణ, క్షమా గుణం కలిగి ఉండా లన్నారు. కార్యక్రమం లో సంఘ కార్యదర్శి దార్ల రాజశేఖర్, సభ్యు లు ఎం యు రఘు కుమార్, కె బాలరాజు, టి ఎం రాజకుమారి, సునీల్, ప్రభు కుమార్, సుగుణమ్మ పాల్గొ న్నారు.

## రమణప్పనాయుడు మృతి.. ఎమ్మెల్యే నివాళులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని దొన్నికోట గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రమ ణప్ప నాయుడు అనా రోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతుడి భౌతికకా యంపై పూలమాలలు వేసి నివాళు లర్పిం చారు. కుటుంబాన్ని పరామర్శించి అన్నివేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



# సిపిడబ్ల్యుఎస్ పథకాలు పూర్తిగా పనిచేసేలా చర్యలు తీసుకోండి

**– నీటి వృధాను అరికట్టి తాగునీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి..**
**– ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో జరిగే ఉపాధి పనులను తనిఖీలు చేయాలి..**
**– జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు..**



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్డబ్ల్యూఎస్ అధి కారులు గ్రామాలలో చేతిపంపుల మర మ్మత్తులను గుర్తించి నాలుగు గంటల లోపు మరమ్మత్తు పనులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని మున్సిపల్ సమా వేశ భవనం నందు కదిరి డివిజన్ పరిధి లో మండలాల అధికా రులతో తాగునీటి ఎద్దడి నివారణ పై, ఉపాధి హామీ పను లపై, ఎన్నికల ప్రవర్తన నియమాలపై, కదిరి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం పై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆలయ ఈవో శ్రీనివా సరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకట నారాయణ, డ్వామా పిడి విజయ ప్రసాద్ హాజరయ్యారు. సమావేశంలో కదిరి, తనకల్లు, తలుపుల, నల్లచెరువు, ఆమడ గూరు, ఎన్పి కుంట, గాండ్లపెంట, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదిత రులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల ని తెలిపారు. తాగునీటి కోసం సరఫరా చేసే నీటిని ఇతర అవస రాలకు అనగా వాహ నాలు, నీటి పథకాలు శుభ్రం చేయ డం, గార్డెన్లకు వాడడం వంటి అవసరాలకు ఉపయోగించ కూడ దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే కొళా యిల ద్వారా నీటిని వృధాగా పోనీయకుం డా చేయడం పైన, తాగునీటిని పొదపుగా వినియోగించు కోవా ల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగిం చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. సిపిడబ్లుఎస్ స్కీమ్ లన్నీ సమగ్రంగా పనిచేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డబ్లుఎస్ అధికారు లను ఆదేశించారు. వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయా లని తెలిపారు. ఆర్ బ్ల్యూఎస్ క్షేత్రస్థాయిలో గ్రామస్థాయిలో చేతి పంపులు మరమ్మత్తులు గుర్తించి, నాలుగు గంటల లోపల మరమ్మత్తుల పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. సచివాలయ సిబ్బం ది, ఆర్డబ్ల్యూఎస్ అధికా రులు, సమన్వయం తో పనిచేసే నీటి ఎద్దడి నివారణకు కార్యచరణ ప్రణాళికలు శ్రీకారం చుట్టాలని తెలిపారు. ఆయా ఎంపీడీలతో, ఆర్డబ్ల్యూఎస్ అధికా రులతో తాగునీటి ఎద్దడి నివారణ, సిపిడబ్ల్యు స్కిమ్స్ పై ఏ విధంగా అమలు చేస్తున్నారు ఆరా తీశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఈ వేసవి నుంచి కూలి పెరగ నుందన్నారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి కొత్త వేతనం అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వు లు జారీ చేసింది. దీంతో రోజుకు రూ. 272 అందుతున్న కూలి రూ.300కు పెరగ నుంది. ప్రతిరోజు 7 గంటల పని చేస్తే 300 రూపాయలు వస్తుం దని ఉపాధి హామీ అధికారులు కూలీలకు తెలియజేయాలని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి ఉద యం 11 గంటల వరకు, సాయంత్రం సమయంలో పనిచేస్తే ఉపాధి కూలీ అందు తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిగే ఉపాధి పనులు ఆయా ఎంపీడీవోలు, ఉపాధి ఏపీ డీలు పర్యవేక్షిం చాలని తెలిపారు. వేసుకుని దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు నీడ, త్రాగు నీటి సౌకర్యము కల్పిం చాలని తెలిపారు. కదిరి లక్ష్మీనరసిం హస్వామి రథోత్స వము నందు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని దేవస్థానం అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ పలకరింపు యాత్ర

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలంలోని కొడిగేనహళ్లి పంచాయతీలో పెద్దిరెడ్డిపల్లి గ్రామం నందు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ నియోజక వర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీచరణ్ భర్త చరణ్ రెడ్డి పర్యటన చేశారు. పర్యటిస్తుండగా గజమాలతో స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్తూ వారి యోగ క్షేమాల గురించి ఆరా తీశారు తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల తీరుకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి సుమారుగా 30 కుటుంబాలు శ్రీచరణ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు,, సర్పంచులు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఇఫ్తార్ విందు

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలంలోని కోడిగేన హళ్లి మజీద్ నందు ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏపీసిసి రాష్ట్ర ఉపాధ్యక్షు డు కేటీ శ్రీధర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం లకు పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష ఇస్లాంలోని ఐదు మౌలిక సూత్రాలలో ఒకటి ఆయన తెలియజేశారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవంకు ప్రతీక టిడిపి

### – ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్



మడకశిర మేజర్ న్యూస్ : తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆవిర్భవించినది తెలుగుదేశం పార్టీ అని ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ అబివర్ణించారు. శుక్రవారం పార్టీ 42 వ ఆ నిర్బావ దినోత్సవం ను పురష్కరించుకొని పట్టణంలోని పెనుకొండ రోడ్డులో వుంటున్న పార్టీ కార్యాలయం వద్ద , మండల కేంద్రము అమరాపురం లోని ఆయన నివాసం వద్ద పార్టీ శ్రేణులతో కూడి పార్టీ పథకాన్ని ఆయన తండ్రి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండాయేనని పేర్కొన్నారు. సమాజమేదేవాలయం–ప్రజలే దేవుళ్లు అన్న స్పూర్తితో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని కొనియాడారు. ఆ మహానీ యుని ఆశయ సాధన, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తోన్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికి ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దివంగత ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ టిడిపి, జనసేన, భాజపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కదిరి పర్యటనను దిగ్విజయం చేద్దాం

- ఏప్రిల్ 1న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి కదిరిలో రోడ్ షో
- 6 గంటలకు ఇఫ్తార్ విందులో పాల్గొననున్న సీఎం
- కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్

**కదిరి, మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల తర్వాత మొట్టమొద టిసారిగా ఏప్రిల్ 1న కదిరి పట్టణానికి మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర గా ముఖ్య మంత్రి వస్తున్నట్లు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మ ద్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఎస్ మబ్బిలి హనుమాన్ శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పా టు చేసిన మీడి యా సమావేశంలో బిఎస్ బిఎస్ మక్బుల్ అహ్మద్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ 1న మధ్యాహ్నం మూడు గంటలకు కదిరి పట్టణానికి చేరుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు పట్టణం లో ముఖ్యమంత్రి రోడ్ షో కొనసాగిస్తారని ఆపై వేమారెడ్డి కూడలి నందు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి తెలిపారు. అనంత రం సాయంత్రం 6 గంటలకు పట్టణ సమీపంలోని గ్రాండ్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో సీఎం పాల్గొంటారని వెల్లడిం చారు. తన గురించి టిడిపి నాయకుడు మాట్లాడారని, తనది బెంగళూరు కాదని తాను పుట్టి పెరిగింది కదిరి పట్టణంలోనే అని, ఇక్కడే చదువు కున్నానని, తన



స్నేహి తులు బంధువులు సైతం ఇక్కడే ఉన్నట్లు తెలిపారు. ఆ నాయకుడి స్థానికత గురించి మాట్లాడితే హాస్యాస్పదంగా ఉంటుందని విమర్శిం చారు. వ్యక్తి గత విషయాలపై విమర్శలు చేయడం మంచిది కాదని ఆయనతో పలికారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రోడ్ షో సందర్భంగా నియో జకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్ర తినిధులు, అభిమా నులు, పెద్ద ఎత్తున పాల్గొని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, సిఈ సి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జిలాన్, మున్సిపల్ కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# శ్రీవారి బ్రహ్మ రథోత్సవానికి సర్వం సిద్ధం..

- చింత తెడ్లు.. భారీ మోకులు - ఎటు చూసినా దవనం,మిరియాలు, కుంకుమ అమ్మకాలు - అశేషంగా తరలివచ్చిన భక్తాదులు

**కదిరి, మేజర్ న్యూస్ :** ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్స వాల లో భాగంగా అత్యంత వైభవంగా జరిగే శ్రీవారి బ్రహ్మ రథోత్సవం ( తేరు) శనివారం ఉదయం వైభవంగా సాగనుంది. ఆలయ అధికారులు రథోత్స వానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. శ్రీవారికి ఉదయం 7 గంటల నుంచి 7:45 గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనం తరం శ్రీవారిని రథోత్స వం పై అలంకరించి తిరువీధుల్లో విహరి స్తారు. బ్రహ్మ రథోత్స వం పై ఉన్న శ్రీవారిని దర్శించుకుని దవనం మిరియాలు చల్లి, కొబ్బరి కాయలు కొట్టి భక్తులు మొక్కులు తెచ్చుకుంటారు.

**చింత తెడ్లు, భారీ మోకు**

శ్రీవారి బ్రహ్మ రథంపై ఊరేగుతుంటే రథచక్రాలు సులభంగా కదిలేందుకు స్వామి కాపులు తెడ్లు వేయ డం, భక్తులు మోకులు లాగడం జరుగు తుంది. మూర్తిపల్లి, కుటా గుల్ల, గంగిరెడ్డిపల్లి లకు చెందిన స్వామి కాపలు వందలాది మం ది భక్తులు హాజరై రథ చక్రాలకు ఇరువై పులా తెడ్లు వేసి నెట్టుతూ రథాన్ని లాగడానికి సహకరిస్తారు. రథం ను లాగడానికి 100 అడుగుల పొడవున భారీ మోకులు రెండు వైపులా ఏర్పాటు చేశారు. పుణ్యం లభించాలన్న.. శ్రీవారి రథం లాగితే శుభం జరుగుతుందని భక్తుల నమ్మకం.



**ఎటు చూసినా దవనం, మిరియాలు, మల్లెపూలు**

అత్యంత పవిత్రమైనవి దవనం, మిరియాలు, మల్లెపూలు, కుంకుమ శ్రీవారికి ఎంతో ప్రీతిపాత్రమైనవి. రథోత్స వానికి లక్షలాది మంది భక్తులు హాజరు కావడం వల్ల శ్రీవారు ఉగ్ర రూపం లో ఉంటారు. శ్రీవారికి శాంతింప చేయడానికి శీతల పదార్థాలు, సుగంధ ద్రవ్యాలు ఉన్న దవనం, మిరియాలు, మల్లెపూలు రథంపై భక్తులు చల్లుతారు. దీర్ఘకాలికంగా ఉన్న పులిపిర్లు, అనారోగ్యంతో ఉన్న వారు శ్రీవారి రథం పైకి దవనం, మిరియాలు చల్లి వేడుకుంటే అవి నయమవుతాయని భక్తుల విశ్వాసం.

**రథోత్సవానికి అన్నదాన ఏర్పాట్లు**

శ్రీవారి బ్రహ్మ రథోత్సవం శనివారం జరగ నుండగా శుక్రవారం రాత్రి నుంచి భక్తులు వేల సంఖ్యలో కదిరి పట్టణానికి చేరుకోవ డం జరిగింది. భక్తులు భోజనాలకు ఇబ్బందులు పడకుండా కదిరి కి చెందిన స్వామివారి భక్తులు ఉచిత భోజన వసతి ఏర్పాట్లు చేశారు. స్వా మివారి బ్రహ్మరథోత్స వానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఆకలి ఇబ్బందులు ఉండకూ డదన్న ఉద్దేశంతో శని వారం అన్నదాన కార్యక్రమానికి ఇప్పటికే ఏర్పాట్లు గావించారు.

## నేడు శ్రీవారి బ్రహ్మ రథోత్సవం

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనర సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం 8 గంటల కు శ్రీవారి బ్రహ్మ రథోత్సవం ప్రారం భమ వుతుంది. బ్రహ్మర థంపై ఆశీను లైన శ్రీవా రిని దర్శించు నేందు కు కదిరి ప్రాంతం తో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా,



రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందిన భక్తు లే కాకుండా కర్ణాటక , తమిళనాడు, తెలంగా ణ ప్రాంతాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు రథోత్సవం పాల్గొంటారు. స్వామివారికి దవనం, మిరియా లు సమర్పిం చి భక్తులు మొక్కుబ డులు తీర్చుకుంటారు. శ్రీవారికి నిత్య కైంకర్యాల అనంతరం మంటపోత్సవం, తిరు వీధుల్లో రథం వద్ద పుణ్యాహవచనం, బలి హరణ, కుంభహారతి ఆచార్య రిత్వికులు నిర్వహిస్తారు. అనం తరం రథంపై స్వామి వారి ఆరాధన, అక్షతా రోహణం, యార తారణం జరిపి తదుపరి రత చలనంతో శ్రీవారి బ్రహ్మ రథోత్సవం వైభవంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి కదిరికి చెందిన కరే నాగరాజు అండ్ బ్రదర్స్, కరే సుందరరాజు అండ్ బ్రదర్స్, కరే పాండు రంగయ్య అండ్ సన్స్, కరే అశ్వర్థ నారాయణ అండ్ బ్రదర్స్ ఉభయ దారులుగా వ్యవహ రిస్తారు.

# ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలి - జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని ఎస్.వి కళ్యాణ మండపం నందు బిజెపి కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సారివత్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి గెలుపు లక్ష్యంగా కష్టపడి కృషి చేయాలని కార్యకర్తలు అన్ని వర్గాలు అభివృద్ధి చెందడం కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనిపార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందని అన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజలకు వెళ్లి పార్టీని బలపరచాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, పాల్గొన్నారు.



## బ్రహ్మ రథోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన అనంతపురం రేంజ్ డీఐజీ

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుండగా బందోబస్తు ఏర్పాటులను శుక్ర వారం సాయంత్రం అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డిలు పర్యవే క్షించారు. ఆల యంలో స్వామి వారిని డిఐజి ఎస్పీలు దర్శించుకు న్నారు. డీఐజీ, ఎస్పీలకు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు. బ్రహ్మ రథోత్స వం సంద ర్భంగా పట్టణంలోకి పెద్ద పెద్ద వాహనాలు అనుమ తించకుండా ట్రాఫిక్ మళ్లించినట్లు కదిరి డిఎస్పి శ్రీలత తెలిపారు. కార్యక్రమంలో సిఐలు, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



## మందకృష్ణను విమర్శించే అర్హత వారికి లేదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా జాతి ప్రయోజనాల కోసం పోరాడుతున్న మందకృష్ణను విమర్శించే అర్హత వైసిపి ప్రభుత్వం విసిరే చిల్లర కాసులకు అమ్ముడుపోయి, ఎమ్మార్పీఎస్ జాతీయ, అంతర్జాతీయ అధ్యక్షులు పేరుతో చలామణి అవుతూ పట్టుమని పదిమంది కూడా వెంటరాని ఉసురుపాటి బ్రహ్మయ్య, కొమ్మూరి కనకారావు, సువర్ణ రాజు లాంటి వాళ్లకు మంద కృష్ణ మాదిగను విమర్శించే అర్హత, స్థాయి లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులో సభకు మందకృష్ణను రానివ్వమని ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మంద కృష్ణ వరకు అవసరం లేదని,,, తానే గుంటూరులో ఉన్నానని ... ఎలా అడ్డుకుంటారో చూస్తామని హెచ్చరించారు. ఆనవసర మీటింగ్లు, ప్రెస్ మీట్ ల ద్వారా జాతి మర్యాద పోగొట్టొద్దని హితవు పలికారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని నరేంద్ర మోడీ తెలుగు రాష్ట్రాలకు హామీ ఇచ్చారని, గతంలో చంద్రబాబు వాయువు ఎస్సీ వర్గీకరణ అమలు కావడంతో ఎంతోమంది ఉద్యోగాలు సాధించాలని, మాదిగలకు వారు ఎంతో మేలు చేశారని రాష్ట్రంలో టిడిపి కూటమికి మద్దతు తెలపడం జరిగిందని దాసు తెలియజేశారు. మాదిగలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో ఏం మేలు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## మేమంతా సిద్ధంను జయప్రదం చేయండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం కార్యక్రమంలో ఏప్రిల్ 1న కదిరి కి విచ్చేస్తు న్నారని, ముఖ్య మంత్రి పర్యటనను విజయవంతం చేద్దా మని సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్య క్షులు నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ శ్రేణులు ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు, గృహ సారథులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. నవరత్నాల అమలు ద్వారా ప్రజలలో జగ నన్న చెరగని ముద్ర వేసుకున్నారనీ, సామాన్యులు కు సైతం మంచి జరగాలంటే మళ్లీ జగన్ననే ముఖ్య మంత్రి కావాలని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని ఆయన తెలిపారు.



## చోళసముద్రం శ్రీ చౌడేశ్వరి దేవికి ఘనంగా పునఃప్రాణ ప్రతిష్టా కార్యక్రమం

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో వెలిసిన శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారి పునః ప్రాణ ప్రతిష్టా కార్యక్రమంను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు.చోళరాజుల కాలంలో నిర్మించిన ఆలయంకు రమానందన్ ప్రత్యేక చొరువ చూపి రంగులు వేయించి ఆలయంను బహు సుందరంగా తీర్చిదిద్దారు. అందులో భాగంగానే అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు చేసారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున వేదపండితులు వేదపారాయణ, గణపతి ప్రార్ధన, నవగ్రహ హెూమం, అష్టదిక్పాలక హెూమం, ఉదయం విశ్వకర్మ, పంచబ్రహ్మ హెూమాలు, లలితా అష్టోత్తర హెూమం, దుర్గామోహనం, జయాది హెూమం,పుర్ణాహుతి హెూమం,మహామంగళారతి తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యక్రమంకు వచ్చిన భక్తులకు, ప్రజలకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంకు హిందూపురం నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిఎన్ దీపికాతో పాటు వైఎస్సార్సీపీ నాయకులు కొండూరు వేణుగోపాల్రెడ్డి, మధుమతిరెడ్డి, హిందూపురం ఎంపిపి రత్నమ్మ, కౌన్సిలర్ శివ, వైస్ ఎంపిపి అంజినరెడ్డి, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ కేశవమూర్తి, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షన్ల సంఘాల ఐక్యవేదిక కో - చైర్మన్‌గా కరణం హరికృష్ణ..

### - అట్టహాసంగా అభినందన సభ...

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఫోర్టో (పోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్) , అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ ,కార్మిక ,పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక కో చైర్మన్ ఎన్నికైన రాష్ట్ర ఫోర్టో చైర్మన్, ఎన్.టి.ఎ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ అభినందన సభ స్థానిక ఉపాధ్యాయ భవన్ లో అట్టాహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక చైర్మన్ కరణం హరికృష్ణ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ ,పెన్షనర్లు జీతాలు ఏరోజు వస్తాయో తెలియక అయోమయానికి గురవుతున్నారని చెబుతూ ఒకటవ తేదీనే జీతాలు, పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సి.పి. ఎస్, జి.పి.ఎస్ ల ద్వారా ఉద్యోగులకు సామాజిక భద్రత కరువు అవుతోందని విశ్లేషిస్తూ, ఓ. పి .ఎస్ (పాత పింఛను విధానం) పునరుద్ధరణ జరగాలన్నారు. ఓ.పిఎస్ సాధనే లక్ష్యంగా ఐక్యవేదిక పయనిస్తుందని వివరించారు.అనేక సమస్యలతో సతమతమవుతున్న ఉద్యోగ ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు ఆవశ్యకత ఉందని వివరిస్తూ చట్టబద్ధమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం ఫోర్టో భాగస్వామ్య సంఘాల నాయకులు, ఏపీజిఇఏ సంఘాల బాధ్యులు కరణం హరికృష్ణ ని మెమెంటో, శాలువా ,పూల మాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఫోర్టో జిల్లా సెక్రటరీ జనరల్ వెంకట్ నారాయణ రెడ్డి , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, డి టి డబ్ల్యూ టి ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న, పిడుగు శ్రీనివాసులు, ఎస్ డబ్ల్యూ టి ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు విజయలక్ష్మి, శోభామని, ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, ఎన్ టి ఏ రాష్ట్ర కార్యదర్శి రామావత్ నారాయణ నాయక్, ఏపీ ఎస్ ఏపిఏ రీజినల్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, కేటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈరాలప్ప, బీ సీ టు యు రాష్ట్ర అధ్యక్షులు బీరప్ప, ఆపస్ రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్, ఎర్రి స్వామి, ఏపీ జిఇఏ అనంతపురం, సత్తసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపికృష్ణ ,రామా నాయక్, భాస్కర్ రెడ్డి, ఆర్ అండ్ బి సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, బీ టీఎ ఓబులేసు, ఆర్ ఇ ఎఫ్ నాయకులు రాధాకృష్ణ, నారాయణ నాయక్, ఎన్టిఏ నాయకులు పీవీ శ్రీనివాసులు, మురళీధర్ మూర్తి, రాంభూపాల్ రెడ్డి,రవిశంకర్, ఖాజావలి, రామకృష్ణారెడ్డి, కృష్ణ, రాఘవేంద్ర, సత్యనారాయణ, అశోక్, జితేంద్ర, వెంకటరమణ, మోయిన్ అహ్మద్, వెంకటేష్ బాబు, వేణుగోపాల్, అనిత, మోహన్, శ్రీనివాసులు, ఏ. ఆదిశేషయ్య, కొండారెడ్డి, వెంకటేశ్వర ప్రసాద్, సుజాత, శ్రీవాణి ,కృష్ణ కుమారి ,ఎస్ ఎల్ టి ఏ నాయకులు ఆదిశేషయ్య ,వేణుగోపాల్, తులసీదాస్, ఆదిమూర్తి,ఏపీ ఎస్ఏపీఏ ప్రభాకర్, శ్రీనివాసులు, డిడబ్ల్యూటిఏ వెంకటేష్, బిసిటియు ఉమామహేశ్వర్ ,కిష్టప్ప, నాగరాజు ,శివమూర్తి, కేటిఏ శ్రీనాథ్, గంగాధర్, ఐ ఇ ఆర్ టి శ్రీధర్ ,మాధవ,అరీఫ్, తదితరులు 200 పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదవాడిని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి

### - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్

**మడకశిర మేజర్ న్యూస్ :** ఇప్పటిదాకా రాజకీయాల్లో రాణించాన్నా ఎమ్మెల్యే అభ్యర్థిత్వం దక్కాలన్నా వందల కోట్లు ఆస్తులు ఉన్నండి వెచ్చించిన వాళ్ళకే మాత్రమే దక్కేవని అయితే మడకశిరలో దీనికి భిన్నంగా ఒక నిరుపేద ఉపాధి కూలీ అయిన ఈరలకప్ప కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి జగన్మోహన్ రెడ్డి తన మార్క్ రాజకీయా చతురతను, సామ్యత్వాన్ని చాటుకున్నారని హిందూపు రం పార్లమెంట్ అధ్యక్షులు నవీన్ నిశ్చల్ పేర్కొన్నా రు.శుక్రవారం స్థానిక పట్టణంలోని ఈరలకప్ప నివాసం ఆవరణంలో మండ లంలోని ముఖ్య నేతలతో సమీక్ష సమావేశాన్ని ఏర్పా టు చేశారు.ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ నిరుపేద అయిన ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈసందరంగా నాయకులను కోరారు. ఈరలకప్ప గెలిస్తే వైసిపి గెలిచినట్టు కాదని పరోక్షంగా పేదలంతా గెలిచినట్టు అవుతుందని తెలిపారు.పేద కుటుంబంలో పుట్టి ప్రజాసేవకే అంకితమైన తనకు ఎమ్మెల్యే పదవి ప్రజలే ఇస్తారని ఈర లక్కప్ప అన్నారు. వందల కోట్లు గుమ్మరిస్తే తప్ప ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వని ఈ కాలంలో ఒక్క రూపాయి కూడా ఆశించకుండా తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతని నా విషయంలోనే నిరూపించారని అన్నా రు.ఆంధ్ర రాష్ట్రంలో అణగారిన వర్గాలు రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశం ఉన్న ఏకైక నాయకు డు కేవలం జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని కీర్తించా రు.

ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఇప్పటిదాకా వివాహం కూడా చేసుకో లేదని ఈ జీవితం ప్రజా సంక్షేమంకోసం రాజకీయ సేవకే అంకితం చేస్తానని బావోద్వేగంతో అన్నారు. ఈరలక్కప్ప మాటలు వింటున్న సభలో పార్టీ శ్రేణులు, సభీకులు హర్షదనుల నడుమ చప్పట్లు కొడుతూ కేరింతలు కొట్టారు. వంద సార్లకు పైగా జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కారని మీరంతా కేవలం రెండుసార్లు బటన్ నొక్కి జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకొని సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, మాజీ మంత్రి నరస్సే గౌడ్, మాజీ శాసనసభ్యులు వైటీ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నలిని రంగే గౌడ్,రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి,రవి శేఖర్ రెడ్డి,జిబి శివకుమార్,జడ్పిటిసి సభ్యులు అనంతరాజు, సరోజమ్మ మూర్తి, మండల కన్వీనర్లు రామిరెడ్డి,పుట్ట కామప్ప, కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, నాగరాజుగౌడ్, శాలిని, వెంకట రంగారె డ్డి,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



## రేపు బెంగళూరు వైఎస్సార్సీపీ సభను విజయవంతం చేయండి : కోడిపల్లి కామరాజు



అగళి మేజర్ న్యూస్ : మడకశిర నియోజక వర్గం బెంగళూర్ వైఎస్సార్సీపీ కార్యకర్తల సమావేశం రేపు ఆదివారం ఉదయం 10గంటలకు ఎమ్మెస్ రామయ్య లేఔట్ , వీడియో పూర్ణ ప్రజ్ఞ స్కూల్ రోడ్, నాగసంద్ర మెట్రో స్టేషన్ దగ్గర, మాజీ ఎమ్మెల్యే %=% మంజునాథ్ కార్యాలయం ప్రాంగణములో ఏర్పాటు చేయడం జరిగినది. బెంగుళూరులో నివసిస్తున్న మడకశిర ప్రాంత ఓటర్లతో ముఖాముఖి కావడమే లక్ష్యంగా ఆదివారం వస్తున్న పెద్దలు మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లాధ్యక్షులు నవీన్ నిశ్చల్, పరిశీలకులు పోకుల అశోక్ కుమార్, మల్లు ప్రసాద్ రెడ్డి , మన నియోజకవర్గ అసెంబ్లి అభ్యర్థి ఈరలక్కప్ప, పార్లమెంటు అభ్యర్థి బోయ శాంతమ్మ, నియోజక వర్గ పెద్దలు కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగే గౌడ్, బిసి ఉపాధ్యక్షులు హలకూరు కాంతారాజు, అనంతరాజు, శివప్రసాద్, జిబి శివకుమార్, తదితర నియోజకవర్గ పెద్దలు విచ్చేయుచున్నరు. కావున బెంగుళూరులో నివసిస్తున్న మడకశిర వాసులు, వైఎస్సార్సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోడి పల్లి కామరాజు కోరుతున్నారు. .

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్.. యువకుడు మృతి

పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొనగా ద్విచక్ర వాహన చోదకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం అర్ధరాత్రి సమయంలో జరిగిన ప్రమాదంలో బుక్కపట్నం మండలం నారసింపల్లి గ్రామానికి చెందిన యువకుడు విష్ణువర్ధన్ నాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పుట్టపర్తి నుంచి నారసింపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళు తున్న విష్ణువర్ధన్ నాయుడును రహదారి పనులు చేస్తున్న ట్రిప్పర్ బలంగా ఢీకొన్నది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విష్ణువర్ధన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుకొండకు తరలించారు.



మృతుడికి నివాళులర్పించిన మాజీ మంత్రి: పుట్టపర్తి మున్సిపాలిటీ సమీపంలోని కర్ణాటక నాగేపల్లి వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన విష్ణువర్ధన్ నాయుడుకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నివాళులర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం నారసింపల్లి గ్రామానికి వెళ్లిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

## వాల్మీకులకు అధిక సీట్లు కేటాయించడం హర్షనీయం

**– జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న వాల్మీకి**

శింగనమల మేజర్ న్యూస్ : వాల్మీకిలకు అధిక సీట్లు కేటాయించినందుకు చంద్రబాబు నాయుడు కి , నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న వాల్మీకి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు కి రాయదుర్గం నియోజకవర్గం అభ్యర్థిగా కేటాయించడం జరిగింది. గుంతకల్ మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా మంత్రాలయ నియోజకవర్గ అభ్యర్థిగా రాఘవేంద్ర రెడ్డి, ఆదోని బిజెపి అభ్యర్థిగా డాక్టర్ పార్థసారధి కి అభ్యర్థులుగా నియామకం జరిపినందుకు వాల్మీకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

శింగనమల మేజర్ న్యూస్ : సింగనమల మండల కేంద్రంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మండల పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నేటికి 42 సంవత్సరాలు అవుతుందని, చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా బండారు శ్రావణి ని గెలిచే వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ,గోరంట్ల మారుతి నాయుడు, మాజీ మండల పార్టీ కన్వీనర్ చితంబరి దొర, చిదానంద నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాసుల చంద్రమోహన్ ,గుర్రం లక్ష్మీనారాయణ, సింగనమల గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ , సింగనమల మాజీ వైస్ ఎంపీపీలు వెంకటేష్, వెంకటరమణ ,సింగనమల పెద్ద నాగముని, మాజీ ఎంపీటీసీ కుళ్లాయప్ప, జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న, చిక్కాల చంద్రాయుడు, సత్య సత్యనారాయణ, డాల్ వీరనారాయణ ,మొండి పోగుల ఎర్రి స్వామి, లోలూరు నారాయణస్వామి, పేపర్ నల్లప్ప, బోయ సుధాకర్ , మట్లగొంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మనమంతా టీడీపీ సేవకులమే : మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీకి,ప్రజలకు మనం ప్రజా సేవకులమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు పెద్ద పీట వేస్తామని శుక్రవారం పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుక్కపట్నం మండలంలోని కొత్తకోట, అగ్రహారం పంచాయతీలకు నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయలన్నారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా సైనికుల్లా పనిచేస్తే భారీ మెజారిటీతో విజయం ఖాయం అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. టీడీపీ తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకం ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. 50 ఏళ్లు నిండిన బీసీలకు ప్రతినెల రూ.4000 పించన్ ఇస్తామన్నారు. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో అమ్మకు వందనం పథకం ద్వారా 15000 అందిస్తా మన్నారు. ప్రతి మహిళ కు ఆడబిడ్డ నిధి కింద ఏటా రూ.18000 మంజూరు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. అర్హులైన రైతుకు ఏడాది కి పంట సాయం కింద రూ 20 వేలు చొప్పున అందజేస్తామని తెలిపారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో బూత్ స్థాయి ఇన్చార్జ్ లు,యూనిట్ ఇన్చార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు ఈ ఎన్నికల్లో అత్యంత కీలకంగా పనిచేయాలన్నారు. ప్రత్యర్థి పార్టీ చేసే కుట్రలను,దొంగ ఓట్లను అరికట్టాలని, మన కార్యకర్తలు అందుకు సంసిద్దులు కావాల న్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలో టీడీపి జెండా ఎగరాలంటే పల్లె సింధూర సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లి రెడ్డి, కటారు గంగాధర్ ,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**– మండల టిడిపి కార్యాలయ ప్రారంభోత్సవం**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురు గా శుక్రవారం తెలుగు దేశం పార్టీ మండల కార్యాలయం మండల టిడిపి నాయకులు నూతనంగా ప్రారం భించారు. పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి మామ (మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ) ఆదేశాలు మేర నల్ల మాడ మండల కార్యా లయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం మండల కన్వీనర్ మైలే శంకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం తెలుగు దేశం నాయకులు మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు మైలే శంకర్, సామకూటి ఆదినారాయణ, డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు లు పేదలు, బడుగు బలహీన వర్గాల తెలుగుదేశం పార్టీ అభివృద్ధి అట్ట డుగు స స్థాయిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవాన్ని కించపరిచిన జాతీయ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి ఆంధ్రప్రదేశ్ ఉన్న తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటిన నంద మూరి తారక రామా రావు పార్టీ ఆవిర్భావం చేసిన రోజన్నారు. పార్టీ స్థాపించి ఆరు నెలలోనే ముఖ్యమంత్రి అయిన ఘనత సాధించిన



మొట్ట మొదటి నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామా రావు అని తెలిపారు. జాతీయ స్థాయిలో కీలకమైన ప్రధాన మంత్రిని ఎంపిక చేసే స్థాయికి నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా కూడా పనిచే శారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 42 సంవత్సరాలు పూర్త యిన సందర్భాన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న తెలుగు దేశం పార్టీ తమ్ముళ్లు స్వీట్ స్వీట్లు, పండ్లు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మైలే శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జడ్పి టిసి అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, రమణారెడ్డి, సలాం ఖాన్, రాజారెడ్డి, వెంకటరమణ నాయు డు, మైలే రామచంద్ర, గందోడి శ్రీరాములు, పుట్ల రవీంద్ర, శ్రీని వాసులు, మణి కుమారి, కృష్ణమూర్తి, రాము రెడ్డి, ఎస్ సూర్య నారాయణ రెడ్డి, నాగరాజు, పఠాన్ బాబావాలి, ఈశ్వ రయ్య, చంద్ర శేఖర్, ఎం. నరసింహులు, గందోడి శ్రీరాములు, మల్లికార్జున, జనార్ధన్, గంగాద్రి. మణికుమారి, అశ్వక్ ఖాన్, చిన్న భాష , అబ్బాస్ ఖాన్, సురేందర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, గందోడి హరిబాబు, రవీం.ద్ర నాయక్ ,చంద్రశేఖర్ రెడ్డి , ఈశ్వరయ్య, మంజునాథ రెడ్డి, మాజీ డీలర్ చంద్ర, శ్రీనాథ్, ఎస్.కేశవరెడ్డి లు పాల్గొన్నారు.

## పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పుట్టపర్తి టీడీపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. శుక్రవారం పుట్టపర్తి టీడీపీ మండల నాయకులు అధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జై ఎన్టీఆర్, జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్ ఆశయలను సాధిస్తాం చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. పేదల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. బిసి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది టీడీపీ అన్నారు. అన్న నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నమ్మిన వ్యక్తి అని అందుకే టీడీపీని స్థాపించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. ఇప్పటికీ పార్టీ స్థాపించి 42 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని అమడగూరు, ఓడి చెరువు, నల్లమాడ, కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి, కొండక మార్ల టిడిపి కార్యాలయంలో టిడిపి జెండా ఎగరవేసి పార్టీ ఆవిర్భావ వేడుకలు తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు వాల్మీకి రామాంజనేయులు, కన్వీనర్లు విజయకుమార్, బెస్త చలపతి, మహమ్మద్ రఫీ, ఓబులేసు, పుల్లప్ప, శ్రీరామ్ రెడ్డి, శ్రీరామ్ నాయక్, బొమ్మయ్య, దయ్యాల ఉమాపతి యాదవ్, అంబులెన్స్ రమేష్, మాల మనోహర్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఓట్లు వేసి ఆశీర్వదించండి... అభివృద్ధితో అండగా నిలబడతా

**– వైసిపి ప్రచారంలో పీడీ రంగయ్య, శంకర్ నారాయణ**



కుందుర్పి, మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఓట్లతో ఆశీర్వదించండి, అభివృద్ధితో మీకు అండగా నిలబడతమని వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రమైన కుందుర్తిలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఉదయం 8 గంటలకే మండల కేంద్రానికి చేరుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ లకు వైసిపి మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, మండల ఉపాధ్యక్షురాలు శ్రీలక్ష్మి అజయ్ బాబు, ఎంపీటీసీ గంగమ్మ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. రాజకీయ నాయకులు దేవములుగా భావించి ప్రచారం ప్రారంభించే పెట్రోల్ బంక్ ఏరియానుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన నాయకులు బ్యాంక్ సర్కిల్, మార్కెట్, రామాలయం మీదుగా ప్రధాన వీధులతో పాటు పలు కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వందలాది మంది ప్రజలతో ప్రారంభమైన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మాట్లాడుతూ కుల, మత రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన లబ్బిదారులందరికీ నేరుగా ఫలాలు అందించిన జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకువేసి ఓట్లతో ఆశీర్వదించండి అభివృద్ధితో ప్రజలందరికీ అండగా నిలబడతామని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాధాస్వామి, ఎంపీపీ కమలా నాగరాజు, మండల ఉపాధ్యక్షులు బీంరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మాజీ జెడ్పిటిసిలు, రాజగోపాల్, ఈరన్న, జెఎసి కన్వీనర్ రాము, సింగల్ విండో అధ్యక్షులు వన్నూర్ రెడ్డి, మందలపల్లి భీమప్ప, సర్పంచులు హసీనాబీ అతావుల్లా, గోవిందమ్మ ఓబన్న, జగన్, వరలక్ష్మి, మహాదేవి, వెంకటేష్, కోఅప్షన్ సభ్యులు మూజిసాబ్, స్థానిక నాయకులు పెద్ద ఓబులేశప్ప, నాగలక్ష్మి, శీర్లమంజునాథ్, మంగళమూర్తి, పోతాగనపల్లి రమేష్, యాలం మంజునాథ్, వై నారాయణస్వామి, కురుబ సుబ్రహ్మణ్యం, తమ్మయ్య దొడ్డి రాజశేఖర్, వైసీపీ కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మీయ సమావేశం విజయవంతం చేద్దాం

## – అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్

శెట్టూరు, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న యాదవ సోదర సోదరీ మణులు బంధువులు అందరూ ఐక్యమత్యంగా కలిసికట్టుగా నియోజకవర్గంలో జరగబోయే యాదవుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేద్దామని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని శుక్రవారం యాదవ కుల పెద్దలతో కలిసి మండలంలోని పలు గ్రామాల యందు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో జరగబోయే యాదవుల ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గంలోని యాదవ సోదర సోదరీమణులందరూ తరలివచ్చి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేద్దామని అన్నారు. నియోజకవర్గంలో జరగబోయే యాదవుల ఆత్మీయ సమావేశము జరగబోయే తేదీని యాదవ కుల పెద్దలతో మాట్లాడి ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ చితప్ప,



జిల్లా టిడిపి బీసీ సెల్ మాజీ అధ్యక్షులు నగేష్ యాదవ్, రామ్మూర్తి యాదవ్, వైస్ సర్పంచ్ ఈరన్న యాదవ్, రంగన్న యాదవ్, మల్లేష్, ఈరన్న, నాగరాజు, మచ్చప్ప, సీనియర్ నాయకులు వీరేష్ యాదవ్, ఎక్స్ సర్పంచ్ వీరభద్రప్ప యాదవ కుల పెద్దలు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుని కలిసిన తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు భార్గవ్



హిందూపురం మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా మదనపల్లికి విచ్చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడిని గురువారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ సత్య సాయి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు తలుపుల భార్గవ్. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకు పూల బొకాయ్ అందిస్తూ కండువా కప్పి ఘనంగా సన్మానించారు. హిందూపురం అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గంలో తెలుగు యువత ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని నారా చంద్రబాబు నాయుడు భార్గవ్ కుసూచించారు.నాటి టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుత ఎన్నికల హామీలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసే విధంగా ప్రజలకు చైతన్యవంతులు చేయాలని కోరారు, టిడిపి అభ్యర్థులు గెలుపు కోసం ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా ప్రచారం చేస్తామని భార్గవ్ పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండల కేంద్రంలోని తెలుగుదేశం కార్యాలయం నందు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982 మార్చి 29వ తేదీన ఆంధ్రుల ఆరాధ్యదైవం, మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ పార్టీ తెలుగు ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుంది అలాగే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా సవితమ్మ ఎంపీ అభ్యర్థిగా బి.కె పార్థసారథిని మంచి మెజార్టీతో గెలిపించాలని మండల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల తెలుగుదేశం నాయకులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.